# ఒక రోమా అధికారి మరియు అతని స్నేహితులు యేసును, తెలుసుకోవడానికి ఒక జట్టు సహాయం చేసింది

పిల్లల కొరకు క్రింది వానిలో ఏ కార్యక్రమాలనైనా ఎన్నుకొండి.

**ప్రార్థన :** "ప్రియ ప్రభువా! కలిసి పనిచేయడానికి, ప్రేమతో ఒకరికొకరు సహాయపడడానికి, నిన్ను మరియు నీ బిడ్డలను సేవించడానికి మా బిడ్డలకు సహాయం చేయి".

**ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా ఎవరైనా పెద్దవారు అపొస్తలుల కార్యములు 10వ అధ్యాయం** నుండి కొర్నేలీ కథను చెప్పాలి లేదా చదవాలి. కొర్నేలీ రోమా సైనికులపై అధికారి. యొప్పేలో ఉన్న పేతురు మరియు అతని జతపనివారు, మరొక నగరంలో అన్యుల మధ్య తొలి క్రైస్తవ సంఘాన్ని స్థాపించడానికి ఏ విధంగా కలిసి పని చేశారో ఈ కథ వివరిస్తుంది. కథ చెప్పిన తర్వాత క్రింది ప్రశ్నలగడండి. *(ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది)*

- కొర్నేలీ ఎటువంటి వ్యక్తి? *(2వ వచనం చూడండి)*
- కొర్నేలీకి యేసును గూర్చి చెప్పడానికి పేతురు వెంట వెళ్ళిన జట్టు సభ్యులెవరు? *(23వ వచనం చూడండి)*
- దేవుడు దర్శనం ద్వారా పేతురుకు ఏమి బోధించాడు? అన్యులపట్ల పేతురుకున్న దృక్పథాన్ని ఏ విధంగా సరిచేశాడు. *(28వ వచనం చూడండి)*
- సువార్త వినడానికి కొర్నేలీతోపాటు ఇంకెవరు ఎదురు చూస్తున్నారు? *(24వ వచనం చూడండి)*
- కొర్నేలీ మరియు అతని కుటుంబంపై పరిశుద్ధాత్మ ఎంత త్వరగా దిగి వచ్చింది? *(44వ వచనం చూడండి)*
- వారెంత త్వరగా లేదా ఎప్పుడు బాప్తీస్మం తీసుకొన్నారు? *(48వ వచనం చూడండి)*



అపొస్తలుల కార్యములు 10వ అధ్యాయం, ఆధారంగా పేతురు మరియు కొర్నేలీల కథను నాటికగా ప్రదర్శించండి.

- ఆరాధన యొక్క నాయకునితో కలిసి పిల్లలు నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.
- కథలోని అన్ని విషయాలను ప్రదర్శించనవసరంలేదు.
- నాటికను ప్రదర్శించడానికి పిల్లలను సిద్ధపర్చడంలో మీ సమయాన్ని వినియోగించండి.
- చిన్న పిల్లలు సిద్ధపడుతుండగా పెద్ద పిల్లలు వారికి సహాయం చేయాలి.
- పెద్ద పిల్లలు మరియు పెద్దవారు కథకుడు, కొర్నేలీ, పేతురు పాత్రలను ధరించాలి. ఒకరు దేవుని స్వరంలా మాట్లాడాలి.
- చిన్న పిల్లలు, పేతురు కలలోని జంతువుల పాత్రలను, విశ్వాసులు మరియు సైనికుల పాత్రలను ధరించాలి. (సైనికుల పాత్ర ధరించేవారు ఈటెలను సూచించే పొటవాటి కర్రలను పట్టుకోవాలి)
- నాటికను చూస్తున్న ప్రేక్షకులు కొర్నేలీ స్నేహితులుగా ఉండవచ్చు.

**కథకుడు :** అపొ.కా.10:1–8 నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి. తర్వాత "కొర్నేలీ నిశ్శబ్దంగా ప్రార్థిస్తున్నాడు. దేవుడతనికి ఏం చెప్తున్నాడో వినండి" అనాలి.

**దేవుని స్వరం :** కొర్నేలీ నేను నీ ప్రార్థనలు విన్నాను. నీవు నన్ను సేవిస్తున్న విధానం చూశాను వెళ్ళు, నా సేవకుడైన పేతురును కనుగొనుము.

**కథకుడు :** అ॥కా॥ 10:9–23 నుండి కథలోని రెండవ భాగం చెప్పి నిశ్శబ్దంగా ప్రార్థిస్తున్నాడు దేవుడతనితో ఏమంటున్నాడో వినండి అనాలి.

**దేవుని స్వరం :** అందరు చూసేలా ఒక దుప్పటి పట్టుకొని నేలమీద నడవాలి. తర్వాత పేతురూ నీవు చాలా ఆకలిగా ఉన్నావని నాకు తెలుసు. ఈ జంతువులను చంపి తిను అనాలి.

**జంతువులు :** దుప్పటి మీద అటూ ఇటూ పాకాలి (మోకాళ్ళు మోచేతుల మీద) కొందరు పంది వలె శబ్దంచేస్తే మరి కొందరు పాములవలె బుస కొట్టాలి.

**పేతురు :** లేదు ప్రభువా! నేను తినలేను. పాములను పందులను తిన్నట్టయితే యూదా ఆచారాలను అతిక్రమించినట్టవుతుంది.

**దేవుని స్వరం :** నేను పవిత్రపర్చిన దానిని నీవు అపవిత్రమైనదని అనవద్దు! లేచి వాటిని చంపుకొని తిను!

**కథకుడు :** పేతురు మరి రెండుసార్లు అపవిత్రమైన వాటిని తాను తిననని చెప్పాడు. ప్రతిసారి దేవుడు వాటిని తాను పవిత్రపర్చానని చంపుకొని తినమని చెప్తాడు.

**సైనికులు :** పేతురుతో కైసరయలోని కొర్నేలీ ఇంటికి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము.

**పేతురు :** మీతో వెళ్ళమని దేవుడు నాకు చెప్పాడు. కొర్నేలీ వంటి అన్యుని ఇంటికి వెళ్ళడాన్ని నా మతం నిషేధించినా నేను దేవుని మాట ప్రకారం వస్తాను. రండి ఈ రాత్రికి ఇక్కడ బసచేయండి. రేపు ఉదయమే వెళ్దాం.

**విశ్వాసులు :** పేతురూ! మేంకూడా యేసునందు విశ్వాసముంచేవాళ్ళమే కాబట్టి నీతోపాటు కైసరయకు వస్తాం నీకు సహాయం చేస్తాం.

**కథకుడు :** అ॥కా॥ 10:24–48 నుండి కథలోని మూడవ భాగం చెప్పాలి. తర్వాత "ఈ నాటికను చూస్తున్న మీరంతా ఇప్పుడు కొర్నేలీ యొక్క కుటుంబ మరియు స్నేహితులన్నమాట. పేతురేమి చెప్తున్నాడో వినండి" అనాలి.

**పేతురు :** కొర్నేలీ! మీకు యేసును గూర్చి చెప్పమని మా వద్దకు మనుషులను పంపించావు. నిన్ను, నీ సంస్కృతీ సంప్రదాయాలను అంగీకరించినట్టుగా దేవుడు నాకు దర్శనంలో చూపించాడు. నిన్ను రక్షించడానికి యేసు చనిపోయి తిరిగి లేచాడు.

**కొర్నేలీ :** మేము పాపులమనీ మాకు యేసు అవసరమనీ పరిశుద్ధాత్ముడు మమ్ములను ఒప్పించాడు.

**పేతురు :** కొర్నేలీ స్నేహితుల వైపు చూస్తూ (ప్రేక్షకులవైపు) చూడండి సోదరలారా వారు పరిశుద్ధాత్మను పొందారు మనం ఇప్పుడే వారికి బాప్తిస్మమిద్దాం!

**కథకుడు :** సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే పైన ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దలనడగవచ్చు.



ఒక **పంది పటాన్ని గీయండి.** అది చూసి గీయమని పిల్లలకు చెప్పండి. వారు తాము గీసిన పటాలను పెద్దలకు చూపిస్తూ అన్ని సంస్కృతుల వారిని అంటే తనవారైనా లేక ఏ ఆచారాలుగల వారైనా అందరినీ దేవుడు పిలుస్తున్నారని ఆ పటం వివరిస్తుందని వారు చెప్పాలి.

ఇతర జాతుల వారితో లేదా తెగల వారితో లేదా ఇతర సంస్కృతీ, సంప్రదాయాలు కలిగిన వారితో యేసును గూర్చి మాట్లాడడం కష్టమనిపించేలా చేసే అంశాలను వివరిస్తూ ఉదాహరణలు చెప్పమని పిల్లలనడగండి.

పెద్దపిల్లలు రోమా సైనికుని పటం గీయవచ్చు (ఈ పాఠం మొదటి పేజీ చూడండి) కొర్నేలీ అనే ఒకమంచి వ్యక్తి యేసునందు ఎలా విశ్వాసముంచాడో మరియు తన స్నేహితులు కూడా నమ్మేలా ఎలాచేశాడో ఆ పటం జ్ఞాపకం చేస్తుందని చెప్పాలి.

**2 దినవృత్తాంతములు 16:9** కంఠస్థం చేయండి. "తన యెడల యదార్థ హృదయము గలవారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది".

**కవిత :** కీర్తన 67:1–4 వచనాలను నలుగురు పిల్లలు ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

మనం ఒక జట్టుగా కలిసి ఇతర సంస్కృతుల ప్రజలకు యేసును గూర్చి ఎలా చెప్పగలమో వివరించే కవితలు, పాటలు, చిన్న నాటికలను పెద్దపిల్లలు వ్రాయవచ్చు.

**ప్రార్థన :** "ప్రభువా, అన్ని దేశాల వారిని, అన్ని జాతుల వారిని పాపము నుండి మరియు మరణము నుండి రక్షించినందుకు నిన్ను స్తుతిస్తున్నాం. వేరువేరు సంస్కృతీ సంప్రదాయాలున్నప్పటికీ అందరినీ మేము ప్రేమించడానికి మరియు వారికి యేసును గూర్చి చెప్పడానికి మాకు సహాయం చేయండి."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net